01ATP17_01ATP17.qxd 17-06-2023 PM 10:55 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 18 జూన్ 2023 పేజీలు : 04

చంద్రబాబు బస్సు యాత్రను విజయవంతం చేయండి

- ఉమ్మడి జిల్లాల టీడీపీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు బికె.పార్థసారథి పిలుపు

మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లాల టీడీపీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, బికె.పార్థసారథి, పరిటాల సునీత

అనంతపురం అర్బన్, జూన్ 17 ప్రభాతవార్త

ఈ నెల 23వ తేది నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిర్వహించే తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు బస్సు యాత్రను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం అనంతపురం పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహజంచారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ.. రాజమహేంద్ర వరం మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో తొలి దశలో ఎంపిక చేయబడిన ఐదు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ బస్సు యాత్ర ఉంటుందని తెలిపారు. జోన్ 5 పరిధిలోని హిందూపురం, అనంతపురం, కర్నూలు, నంద్యాల, కడప పార్లమెంట్ నియోజకవర్గాల్లో బస్సు యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 10 నియోజకవర్గాల్లో ఈ బస్సు యాత్ర కొనసాగుతుందని ఈ యాత్రలో ఆయా పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పొలిట్‌బ్యూరో సభ్యులు మ ఉఖ్య టీడీపీ నేతలు పాల్గొంటారన్నారు. ఈ బస్సు యాత్ర 23న పుట్టపర్తి జిల్లాలో కదిరిలో శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రారంభమవుతుందన్నారు. 23న కదిరి 24న పుట్టపర్తి, 25న పెనుకొండ, 26న మడకశిర, 27న కళ్యాణదుర్గం, 28న రాయదుర్గం, 29న ఉరవకొండ 30న అనంతపురం, జులై 1న రాప్తాడు 2న శింగనమల, 3న గుంతకల్లు నియోజకవర్గాల పరిధిలో ఈ బస్సు యాత్ర కొనసాగుతుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రాజెక్టుల వద్ద సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తారు. 9 గంటలకు పల్లె నిద్ర కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో తెలుగుదేశం ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని పథకాల అమలు అనుమానాలను నివృత్తి చేస్తామన్నారు. అనంతరం ఇరువురు పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.. ఈ పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ హయాంలోజరిగిన అభివృద్ధి సంక్షేమం సాగునీటి ప్రాజెక్టులు పరిశ్రమలు అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తామన్నారు. గత ఐదు సంవత్సరాల తెలుగుదేశం పార్టీ హయాంలో కియా పరిశ్రమ లాంటి వల్ల యువతకు లక్షలాది ఉద్యోగ అవకాశాలు లభించాయని సందర్భంగా తెలిపారు. చంద్రబాబునాయుడు పాలన దక్షిత వల్ల అనేక పరిశ్రమలు రావడం సాగునీటి ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామన్నారు. బస్సు యాత్రలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులతోపాటు మాజీ మంత్రులు పరిటాల సునిత పల్లె రఘునాథరెడ్డి, అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు, టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నర్సనాయుడు, టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి బివి వెంకటరాముడు, టిడిపి మ ఉఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- రాష్ట్రమంత్రి ఉషాశ్రీ చరణ్

- ఘనంగా జగనన్న ఆణిముత్యాలు జిల్లా స్థాయి ప్రతిభా పురస్కారా ప్రధానోత్సవ వేడుకలు

పురస్కారాలను అందజేస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్, జిల్లా కలెక్టర్ గౌతమి, ఇతర ప్రజా ప్రతినిధులు, విద్యార్థులకు జేవికె కిట్లు అందజేసిన దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త

అనంతపురంజిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నగరంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం జగనన్న ఆణిముత్యాలు జిల్లా స్థాయి ప్రతిభా పురస్కార ప్రధానోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఆత్మీయ అతిథులుగా జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ యం.గౌతమి, గౌరవ అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, సభాధ్యక్షులుగా నఅంతపురం నగర కార్పోరేషన్ మేయర్ వసీం, విశిష్ట అతిథులుగా శాసనమండలి సభ్యురాలు మంగమ్మ, రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్ర నాటక అకాడమీ చైర్పర్సన్ హరిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్, ఎల్ఎం ఉమాదేవి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ మేడా రామలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి, రజక కార్పోరేషన్ చైర్మన్ రంగన్నలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేవ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధికప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పిల్లలకు బంగారు బాట వేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ యం.గౌతమి మాట్లాడుతూ.. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం విద్యార్థులకు వరం లాంటిదని పేర్కొన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్య వ్యవస్థను పటిష్టం చేసి అనేక పథకాలను ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులు ఇదే స్ఫూర్తితో బాగా చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పదో తరగతి టాపర్లు 23 మందికాగా, ఇంటర్మీడియెట్‌లో 18 మంది టాపర్‌గా నిలిచారని తెలిపారు. ఇందులో మేనేజ్‌మెంట్ పాఠశాలలకు సంబంధించి జిల్లా ప్రథమస్థాయిగా నిలిచిన ఏడు మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50వేలచొప్పున, ద్వితీయ స్థానం 8 మందికి ఒక్కొక్కరికి రూ.30వేలు, అలాగే తృతీయ స్థానం 8 మందికి 15వేల చొప్పున, ఇంటర్మీడియేట్ 18 మందికి ఒక్కొక్కరికి రూ.50వేలచొప్పున జిల్లా స్థాయి ప్రతిభా పురస్కార ప్రధానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాపరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందాలని తెలిపారు. అనంతరం నగదు బహుమతుల పంపిణీలో భాగంగా రూ.48,26,000ల మోడల్ చెక్కును విడుదల చేశారు. అనంతరం నగర మేయర్, డిప్యూటీ మేయర్లు, రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్పర్సన్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్, ఆర్డిఓ సురేష్‌బాబు, ఏసి.గోవింద నాయక్, డివైఈఓ వెంకటరమణ నాయక్, ఆర్ఐఓ సురేష్‌బాబు, డిటిడబ్ల్యూఓ అన్నాదొరై, డిప్యూటీ డీఈఓలు పద్మప్రియ, శంకర్‌ప్రసాద్, డిసిఈబి సెక్రెటరీ లోకేశ్వర్‌రెడ్డి, డిఈఓ ఆఫీస్ ఏఎస్ఓ ఓబులరెడ్డి, ఏపిఓలు నాగరాజు, మారుతి, పర్యవేక్షకులు సరళకుమారి, సెక్రోరియల్స్ ఆఫీసర్లు హరికృష్ణ, వాణిదేవి, అసిస్టెంట్ సెక్రోరియల్స్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పాలిట మృత్యు శకటాలు..!

- జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ తనిఖీలు

- ఫిట్‌నెస్‌కు దూరంగా 162 బడి బస్సులు - ఇప్పటి వరకు 17 కేసులు నమోదు

అనంతపురంలోని బడి బస్సుల ఫిట్‌నెస్‌ను పరిశీలిస్తున్న ఎంవిఐ రమణారెడ్డి

అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త

విద్యాసంవత్సరం ప్రారంభం అయిన వేళ బడి-కాలేజ్ బస్సులకు అత్యంత ముఖ్యమైనది ఆర్టీఏ అధికారులు ఇచ్చే ఫిట్‌నెస్ సర్టిపికెట్. కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు తమ బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించేందుకు ఆసక్తి చూపించకపోవడంతో ఫిట్‌నెస్ లేని బస్సులు విద్యార్థుల పాలిట మృత్యుశకటాలుగా మారే పరిస్థితి కనిపిస్తుంది.

అనంతపురం జిల్లా కేంద్రంతో పాటు తాడిపత్రి, గుంతకల్లు, రాయదుర్గం రవాణా శాఖ కార్యాలయాల్లో బడి-కాలేజ్ బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు ముమ్మరంగా జరుగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 730 బడి-కాలేజ్ బస్సులు ఫిట్‌నెస్ పరీక్షలకు రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 568 బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు పొందడం జరిగింది. ఇంకా 162 బస్సులు ఫిట్‌నెస్ చేయించుకోవడానికి రావాల్సి ఉందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నాయి.

730 బస్సులకు..568 బస్సులకే ఫిట్‌నెస్ :

ఇప్పటి వరకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలు, కళాశాలలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు అవసరమైన బస్సులు 730 ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే ఇప్పటి వరకు 568 బస్సులకు మాత్రమే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు పొందాయని అధికారులు చెబుతున్నాయి. కాగా కొందరు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు తమ బస్సులకు ఫిట్‌నెస్ చేయించేందుకు ఆసక్తి చూపించడం లేదని దీనిని బట్టి చూస్తే స్పష్టంగా అర్థం అవుతోంది. విద్యా సంవత్సరం ప్రారంభమై వారం రోజులకు పైగా గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఇంకా దాదాపు 162 బస్సులు ఫిట్‌నెస్‌కు రాకపోవడం ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల అనాసక్తికి అద్దం పడుతుంది.

ఫిట్‌నెస్ లేని బస్సులపై చర్యలుః డీటీసీ ఎం.వీర్రాజు

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న తమ కార్యాలయాల్లో బడి-కాలేజ్ బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు ముమ్మరంగా జరుగు తున్నాయి. ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటు న్నాము. గత సోమవారం నుంచి జిల్లా వ్యాప్తంగా తనిఖీ చేస్తున్నాము. ఇప్పటి వరకు 17 బస్సులపై చర్యలు తీసుకున్నాము. ఈ తనిఖీలు ఇంకా ముమ్మరం చేస్తాం.

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు దుర్మరణం..!

-మూడేళ్ల కొడుక్కు తీవ్రగాయాలు, సురక్షితంగా బయటపడ్డ రెండేళ్ల కొడుకు

-ద్విచక్రవాహనంపై అనంతపురం వెళుతున్న కుటుంబాన్ని ఢీకొన్న లారీ

-అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి పెన్నహోబిళంవద్ద ఘటన

-కణేకల్లులో జరిగిన దేవరకు వచ్చి తిరిగెళ్లుతూ మృత్యు ఒడిలోకి భార్యభర్తలు

రోడ్డు ప్రమాద దృశ్యం

గుర్తుపట్టని విధంగా నుజునుజ్జు అయిన మంగల నాగరాజు, స్వాతి మృతదేహాలు

గాయపడిన చిన్నారులను 108లో జిల్లా కేంద్రానికి తరలిస్తున్న దృశ్యం

మృతులు మంగల నాగరాజు, స్వాతి దంపతులు (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త

ఘోర రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మంగల నాగరాజు (26), స్వాతి (20) దుర్మరణం చెందగా మూడేళ్ల వయసుగల పెద్దకొడుకు హేమంత్ తీవ్రంగా గాయపడగా రెండేళ్ల వయసుగల చిన్న కొడుకు భానుప్రకాష్ సురక్షితంగా బయటపడిన హృదయ విదారక ఘటన ఉరవకొండ మండల పరిధిలోని పెన్న హోబిళం కొత్త బిడ్జీవద్ద చోటు చేసుకుంది. శనివారం ఉదయం 6 గంటల సమయంలో జరిగిన కలిచివేసే ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, మృతుల బంధువులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...

జిల్లా కేంద్రం అనంతపురంలోని రామ్‌నగర్‌కు చెందిన మంగలి నాగరాజు కులవృత్తి ద్వారా జీవనం సాగిస్తున్నాడు. భార్య పుట్టినూరు కణేకల్లులో ఈనెల 14వ తేదీన జరిగిన దేవరకు కుటుంబమంతా వచ్చారు. దేవరలో పాల్గొని సంతోషంగా శనివారం ఉదయం ద్విచక్రవాహనంలో కుటుంబమంతా అనంతపురంకు బయలు దేరింది. వారి ద్విచక్ర వాహనం ఉరవకొండ మండలం పెన్నహోబిళం సమీపంలోని బిడ్జీ వద్దకు చేరుకోగానే ఎదరుగా వేగంగా వచ్చిన లారీ (నంబర్: ఏపీ39టి 7952) ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొంది. దీంతో తీవ్రగాయాలతో భార్యా భర్తలు నాగరాజు, స్వాతిలు అక్కడిక్కడే ప్రాణాలు వదలగా పెద్ద కొడుకు మూడేళ్ల వయసుగల హేమంత్ చేయి, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. అయితే చిన్నకొడుకు రెండేళ్ల వమసుగల భానుప్రకాష్ మాత్రం చిన్నపాటి దెబ్బలు సైతం లేకుండా సరక్షితంగా బయటపడ్డాడు. రోడ్డు గుండే వెళ్లి కొందరు, సమీప బంధువులు గమనించి ప్రమాద విషయాన్ని 108కు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన హేమంత్‌తోపాటు భానుప్రకాష్‌కు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హేమంత్‌కు ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై 108లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. యుపీఎస్ సీఐ వి.హరినాథ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదంలో మృతి చెంది ముఖాలు సైతం గుర్తుపట్టని విధంగా నుజ్జునుజ్జుఅయిన భార్యాభర్తలు నాగరాజు, స్వాతి మృతదేహాలను శ్రీ రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టుకు చెందిన అంబులెన్స్‌లో ఉరవకొండకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని సమీప బంధువుల నుండి పిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి మృతదేహాలకు శవ పరీక్షల అనంతరం వారికి అప్పగించారు. కాగా ద్విచక్రవాహనాన్ని ఢీకొని ఇద్దరు మృతికి కారణమైన అనంతపురంకు చెందిన లారీ డ్రైవర్ ప్రమాదం జరిగిన వెంటనే లారీను అక్కడే వదిలేసి పరారీ అయినట్లు సమాచారం.

కలిచివేసిన అమ్మా..అమ్మా అంటూ చిన్నారుల ఏడుపులు..

రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులు మృతి చెందిన విషయాన్ని అర్థం చేసుకునే వయసు కూడా లేని నాగరాజు, స్వాతి దంపతుల మూడేళ్లు, రెండేళ్ల వయసుగల కొడుకులు హేమంత్, భానుప్రకాష్‌లు అమ్మా..అమ్మా అంటూ విలపించడం అందరినీ కలిచివేసింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన హేమంత్ ప్రాథమిక చికిత్స సమయంలో అమ్మ కావాలి అంటూ గుక్కపట్టి ఏడ్వగా సమీప బంధువులు అతన్ని అమ్మ వస్తుంది అంటూ సముదాయించారు. రెండేళ్ల వయసుగల మరో కొడుకు భాను ప్రకాష్ విపరీతంగా ఏడ్వగా సమీప బంధువైన మహిళ ఒకరు ఓదార్చి పడుకుండబెట్టింది. అయ్యో భగవంతుడా ఎంత పనిచేశావయ్యా అభంశుభం తెలియని వయసులో చిన్నారులకు తల్లిదండ్రీ లేకుండా చేశావా అంటూ ఆసుపత్రిలో మృతదేహాలవద్ద బంధువులు విలపించడాన్ని చూసినవారందరూ కంటతడి పెట్టుకున్నారు.

'జగనన్న ఆణిముత్యాలు' నగదు పురస్కారాన్ని సద్వినియోగం చేసుకోండి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:

'జగనన్న ఆణిముతా ్యలు' పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న నగదు ప్రోత్సాహకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. శనివారం పుట్టపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు కింద జిల్లా స్థాయి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ వేడుకలలో వేడుకల్లో జిల్లా కలెక్టర్‌తో పాటు మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, రాష్ట్ర వక్కలిగకార్పోరేషన్ చైర్పర్సన్ డా.నళిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులు సన్మానించి వారి కష్టాన్ని, కృషిని కింది తరగతి విద్యార్థులకు తెలియజేస్తూ వారిలో స్ఫూర్తి నింపడం జరుగుతోందన్నారు. ఇంతకుముందుతో పోల్చుకుంటే ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అడ్వాన్స్‌గా ఉన్నాయని, దానికి 2019 నుండి విద్యారంగంపై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి పెట్టడమే కారణమన్నారు. నాడు-నేడు క్రింద జిల్లాలో మొదటి విడతలో ఎంపిక చేసిన అన్ని పాఠశాలలను అభివృద్ధి పరుచుకున్నామని, రెండవ విడతలో కూడా మౌళిక సదపాయాలు కల్పించి పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, తల్లిదండ్రులకు పిల్లల చదువులు భారం కాకూడదని అమ్మఒడి క్రింద రూ.15 వేలు, జగనన విద్యాకానుక క్రింద పుస్తకాలు, యూనిఫాం, షూలు తదితర వాటిని అందించడం, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ఇందుకు కారణమన్నారు. ఎంతో మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలు వదిలి ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్నారని, ఇందుకు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని కలెక్టర్ అభినందించారు. జిల్లాలో రోళ్ళలాంటి మారుమూల ప్రాంతాల నుండి 590కిపైగా మార్కులను ఇద్దరు విద్యాఉ్థలు తెచ్చుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. చదువుపై ఆసక్తిఉన్న విద్యార్థులను చదివించాలని, ఆర్థిక స్తోమతలేకుంటే తన దృష్టికి తీసుకువస్తే తప్పక చదివిస్తానన్నారు. చదువుతున్న పిల్లలను ప్రోత్సహించడం మనందరి బాధ్యత అన్నారు. అనంతరం మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలల పిల్లలకు జగనన్న ఆణిముత్యాల పథకం క్రింద నగదు ప్రత్సాహకాలు అందించడం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా విద్యారంగానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. జగనన్న గోరుముద్ద, విద్యాకానుక, వసతి దీవెన, విద్యాదీవెన, ఫీజు రీఎంబర్స్‌మెంట్, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా నాడు-నేడు పథకం ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారన్నారు. అనంతరం విద్యాశాఖ అధికారులు వివరాలు తెలియజేస్తూ పాఠశాల స్థాయి,నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, మొత్తం 1026 మంది విద్యార్థులకు రూ.47.15 లక్షల రూపాయల నగదు పుస్కారాలను, ప్రశంసా పత్రాలను అందించారు. వీరిలో పాఠశాల స్థాయిలో 926 మంది, నియజోకవర్గ స్థయిలో 47 మంది, జిల్లా స్థాయిలో 53 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. పాఠశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు రూ.3 వేలు, రెండవ స్థానంకు రూ.2000, మూడవ స్థానంలో నిలిచిన వారికి రూ.1000లు, అలాగే నియోజకవర్గ స్థాయిలో నిలిచిన వారికి ప్రథమ స్థానంకు రూ.15,000, ద్వితీయస్థానంకు రూ.10000, తృతీయ స్థానంకు రూ.5,000ల చొప్పున, జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థుకలు రూ.50,000, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.30,000, మూడో స్థానంలో నిలిచిన వారికి రూ.10,000ల చొప్పున అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గ స్థాయిలో 29మందికి, ఇంటర్‌కు సంబంధించి 24 మందికి నగదు పుస్కారంతో పాటు మెరిట్ సర్టిఫికెట్‌ను, మెడల్, మెమొంటోలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ భాగ్యరేఖ, ఎంపిపి రమణారెడ్డి, పుడా చైర్పర్సన్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, ఇంచార్జ్ డిఇఓ రంగస్వామి, వార్డు కౌన్సిలర్‌భాస్కర్ రెడ్డి, విద్యాశాఖ ఎడిలు నాగరాజు, లాజర్, ఎంఇఓ వెంకరటమణనాయక్, ఆయా పాశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలను అందిస్తున్న దృశ్యం

02ATP27_02ATP27.qxd 17-06-2023 PM 10:57 Page 1

ఫాదర్ ఫెర్రర్ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వాలు నిర్వహించాలి

- రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్, ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గంటౌన్, జూన్ 17 ప్రభాతవార్త : ఈ నెల జూన్ 19న ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడంపై సమావేశంలో ఫాదర్ ఫెర్రర్ జయంతి, వర్ధంతిలు ప్రభుత్వాలు అధికారికంగా చేయాలని అనంతపురం జిల్లా కరువు బారిన పడకుండా రైతులకు వాళ్ల భూముల్లో రాళ్లు ఏరుకునే కార్యక్రమం, నీటి నిల్వలకు చెక్ డ్యామ్స్ నిర్మాణం, స్కూల్స్, ఆసుపత్రుల నిర్మాణం, పేదలకు, మహిళలకు, వికలాంగులకు హౌసింగ్ ఇళ్ల నిర్మాణం యువతీ యువకులు నిరుద్యోగ సమస్య తీర్చి ఉద్యోగాలు ఇవ్వడం, ప్రభుత్వంతో సమానంగా పనిచేస్తున్న ఆర్‌డిటి లాంటి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ ఫాదర్ ఫెర్రర్‌గారు అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ఆఫిలిఎషన్ కోసం అక్షరాలా ఒక కోటి రూపాయలు ఇవ్వడం గొప్పని అలాంటి అనంత ముద్దు బిడ్డ ఫాదర్ ఫెర్రర్ పేరును నామకరణం చేయాలని సేవకు ప్రతి రూపం ఫెర్రర్‌కి భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాలను ముఖ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరుతున్నట్లు సమావేశంలో చల్లా కిషోర్‌చౌదరి, జర్నలిస్టు లింగ ప్రసాద్, వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, ప్రిన్సిపాల్ మల్లికార్జున, ఓబుళరాజు, సెలిన చౌదరి, రోజ్లీ రాజేష్, మున్సిపల్ సానిటరీ ఇన్స్ పెక్టర్‌హరి, కరణం మల్లికార్జునబాబు, బాలబాబు, భాస్కర్‌బాబు, బాబా తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. సోమవారం 19వ తేదిన ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూల మాలలు, ప్రభుత్వ ఆసుపత్రిలో, చిన్న పిల్లలు అనాధ ఆశ్రమంలో పండ్లు పంచిపెట్టే కార్యక్రమం ఉంటుంది అన్నారు.

సీఎం జగనన్న చెప్పాడంటే చేస్తాడంతే..

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 17 ప్రభాతవార్త : పట్టణంలో ఉద్యోగుల సంఘాల నేతలతో మంత్రి ఉషాశ్రీ చరణ్ కలిసి సీఎం జగనన్న చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత కొంత కాలంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో మంత్రివర్గ ఉపసంఘం ఆయా సంఘాల నేతలతో చర్చలు జరిపి వారి కోరికలను, సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి సమస్యలు పరిష్కరిస్తూ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ఏపీ కెబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా నేడు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలోని స్థానిక టి సర్కిల్‌లో ఉద్యోగుల సంఘాల నేతలు, కాంట్రాక్టు లెక్చరర్లు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారితోపాటు కేక్‌కటచేసి సిఎంవైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బస్సు యాత్రపై సమన్వయ సమావేశం

సమావేశానికి హాజరైన టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 17 ప్రభాతవార్త : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు చేపట్టబోయే బస్సు యాత్రపై శనివారం అనంతపురం టీడీపీ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. బస్సు యాత్ర ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా నాయకులు ఈబస్సు యాత్రపై చర్చించారు. ఈకార్యక్రమానికి కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు హాజరయ్యారు. బస్సు యాత్ర పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి కాలవకు ఘన సన్మానం

కాలవ శ్రీనివాసులుని సన్మానిస్తున్న టీడీపీ నేతలు

బొమ్మనహాళ్, జూన్ 17 ప్రభాతవార్త : రాష్ట్ర టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుకు బొమ్మనహాల్ మండలంలోని బొల్లనగుడ్డం గ్రామ టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులును కలిశారు. తెలుగుదేశం రాష్ట్ర బీసీ సాధికారిక సమితి కమిటీలో శాలివాహన సభ్యునిగా బొల్లనగుడ్డం మాజీ ఎంపిటిసి గోపాలు చోటు కల్పించడంతో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులును కలిశారు. తెలుగుదేశం రాష్ట్ర బిసి సాధజకారిక సమితి కమిటీలో శాలివాహన సభ్యునిగా బొల్లనగుడ్డు మాజీ ఎంపిటిసి గోపాలకు చోటు కల్పించడంతో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులను కలిసి కృతజ్ఞతలు తెలిపినాపై నమ్మకం ఉంచి కమిటీలో చోటు కల్పించడం పార్టీకి రుణపడి ఉంటానని చంద్రబాబునాయుడు, కాలవ శ్రీనివాసులుకు, తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్‌తోపాటు టిడిపి నాయకులు వన్నూరుస్వామి, నాగేంద్ర, రామాంజినేయులు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి కెజిబివి విద్యార్థినికి బహుమతి

విద్యార్థికి చెక్కుతోపాటు జ్ఞాపిక అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, జూన్ 17 ప్రభాతవార్త : మండల కేంద్రం సమీపంలోని కస్తూరిబా విద్యాలయంలో 10వ తరగతిలో టాపర్‌గా నిలిచిన తనూజ అనే విద్యార్థినికి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా 50 వేల రూపాయల నగదుతో పాటు జ్ఞాపికను అందచేశారు. ఈ ఏడాది మార్చి నెలలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో తనూజ 583 మార్కులు సాధించి జిల్లా కెజిబివిలో టాపర్‌గా నిలిచింది. చదువులో విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 10వతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు నగదు బహుమతులను జ్ఞాపికలను అందచేయాలని నిర్ణయించుకుంది. ఇందులో భాగంగా శనివారం సత్యసాయి జిల్లా స్థాయిలో జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లేపాక్షి కెజిబివికి చెందిన తనూజ అనే విద్యార్థినికి 50 వేల రూపాయల నగదుతో పాటు జ్ఞాపికను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తనూజ గ్రామీణ ప్రాంతాల్లో వికసించిన పద్మమని ప్రశంసించారు. తనూజను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యలో పోటీతత్వం పెరగాలని అప్పుడే ప్రతి విద్యార్థి స్వచ్ఛంధంగా చదువుకునేందుకు అవకాశం వుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, కెజిబివి ప్రత్యేక అధికారి నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలనుపరిష్కరించడానికే గడపగడపకు మనప్రభుత్వం

- ఉరవకొండ ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డి

గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, జూన్ 17 ప్రభాతవార్త : మండల పరిధిలో శ్రీరంగపురం గ్రామంలో శనివారం రోజున ఆ గ్రామ సర్పంచు సాహితీరెడ్డి, ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించడానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి ఏంచేయాలో అడిగి తెలుసుకుని వెంటనే మండల అధికారులకు అక్కడికక్కడే వారికి తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం విలేకర్ల సమావేశం నిర్వహించారు. చంద్రబాబు చేస్తున్న నీచ రాజకీయాలు, ఎల్లో మీడియా రాస్తున్న నీచ రాతలకు ప్రజలు ఎవరూ నమ్మరాదనిరాబోయే 2024 ఎన్నికల్లో జగనే సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. జగన్ ప్రజలకు అందించిన పథకాలు ప్రజలందరికీ లబ్ది చేకూరుతోందన్నారు. మండలంలో విద్య, వైద్యంకి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వల్ల కార్పొరేట్ స్కూళ్లకంటే ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నతస్థాయిలో నిలుపుతామని తెలిపారు. గ్రామ సచివాలయాన్ని సైతం విశ్వేశ్వర్‌రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగపురం గ్రామానికి చెందిన మారుతిరెడ్డి, శంకర్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, లోకేష్‌రెడ్డి, నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, కాలవ పల్లి సర్పంచు పెద్దన్న, మండల కన్వీనర్ శ్రీనివాసులు, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ, ఎంపిపి పెద్దన్న, జడ్పిటిసి మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డి, చిలకల గోవిందరెడ్డి, గుండ్లపల్లి సర్పంచు పురుషోత్తం, వైస్ ఎంపిపి పుష్పవతి, వైస్ ఎంపిపి వెంకటరెడ్డి, మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పత్రికా విలేకర్లతో మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రెడ్డి

గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినిలకు ప్రశంసా పత్రాలు

విద్యార్థినికి ప్రశంసాపత్రాన్ని అందచేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, జూన్ 17 ప్రభాతవార్త : మండలంలోని టేకులోడు వద్ద వున్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థినిలకు శనివారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందేశారు. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల ఫలితాల్లో పాఠశాలకు చెందిన గంగోత్రి అనే విద్యార్థిని 586 మార్కులతో జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచింది. అలాగే త్రిష అనే విద్యార్థిని 581 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. కళాశాలకు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో ఆదిలక్ష్మి ప్రథమస్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జిల్లాలోని ఎంజెపిఎపిబిసిఎన్‌ఆర్‌డబ్లుఆర్ కళాశాలలో 982 మార్కులు సాధించింది. అలాగే ఎంపిసి విభాగంలో చందన 972 మార్కులతో రెండవ స్థానంలో, భార్గవి 967 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. వారికి వారి తల్లిదండ్రులకు పుట్టపర్తిలో కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదుగా సన్మానించి ప్రశంసాపత్రాలను అందచేసినట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ శ్యామ్‌భూపాల్‌రెడ్డి తెలిపారు.

ఆటపాటల బాలల భవితకు భాగస్వామ్యం గ్రాడ్యుయేషన్ డే

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

లేపాక్షి, జూన్ 17 ప్రభాతవార్త : మండలంలోని కల్లూరు గ్రామంలో అంగన్‌వాడి కేంద్రంలో హిందూపురం ఐసిడిఎస్ సిడిపిఓ రెడ్డిరమణమ్మ ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ జయమ్మ, అంగన్‌వాడి విద్య - ఆటపాటల విద్య బాల భవితకు భాగస్వామ్యం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్‌వాడిలో చదివే పిల్లలు మిగిలిన పిల్లల కంటే చురుగ్గా వుండడమే కాకుండా మానసికంగా శారీరకంగా దృఢంగా వుంటారని అంగన్‌వాడి సేవలు ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడిల్లో ఇచ్చే పౌష్టికాహారం అర్హులు తమ బాధ్యతగా తీసుకోవాలని చిరుధాన్యాలను తమ రోజు వారి ఆహారంలో భాగంగా తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన స్టార్‌స్పోర్ట్స్ తెలుగు వ్యాఖ్యాత

ఏడు శిరస్సుల నాగేంద్రుని వద్ద వున్న దృశ్యం

లేపాక్షి, జూన్ 17 ప్రభాతవార్త : ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయాన్ని విజయవాడ స్టార్‌స్పోర్ట్స్ తెలుగు వ్యాఖ్యాత కళ్యాణక్రిష్ణతో పాటు హిందూపురం అనదపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీధర్‌లు శనివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శిల్పాలు, చిత్రలేఖనాలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆలయంలోని దుర్గాదేవి, వీరభద్రస్వామి వారికి విశేషంగా పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయం గురించి తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఫిజికల్ డైరెక్టర్ సురేష్‌బాబు, క్రికెట్ అంపైర్ అన్సర్బన్, ఆర్డీటి క్రికెట్ ప్లేయర్ శ్రీకాంత్ వారి వెంట వున్నారు.

ఇద్దరు తాగుబోతుల వాదన రెండు కులాల మధ్య ఘర్షణకు దారితీసింది

- ఆరుగురికి గాయాలు, ఇరువురికి తీవ్రగాయాలు

బత్తలపల్లి, జూన్ 17 ప్రభాతవార్త : ఇద్దరు తాగుబోతుల మధ్య వాదన రెండు కులాల మధ్య ఘర్షణకు దారితీయగా ఆరుగురు గాయపడగా, వారిలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలకేంద్రానికి చెందిన ఎరుకుల వేణు, మారుతినగర్‌కు చెందిన బోయ గోపాల్‌లు శుక్రవారం మధ్యం సేవించి గొడవ పడగా అదికాస్తా రెండు కులాల మధ్య ఘర్షణకు దారి తీసిందన్నారు. దీంతో ఇరుకులాల వారు ఒకరిపై ఒకరు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ఆ సమయంలో పోలీసులు ఇరు కులాల వారిని చెరదగొట్టినా, శాంతించని వారు రాత్రి 11 గంటల సమయంలో కళ్లల్లోకి కారం చల్లుకుంటూ ఒకరిపై ఒకరు కట్టెలు, మారణాయుదాలతో దాడులకు దిగారన్నారు. ఈ దాడుల్లో ఇరువర్గాలకు చెందిన ముణీంద్ర, శ్రీనివాసులు, మండల నరసింహులు, రమణ, గణేష్, గవ్వల రమేష్‌లకు గాయాలయ్యాయి. వీరిలో నరసింహులు, ముణీంద్రకు తీవ్రగాయాలైనాయి. వీరిలో ఒకరిని కర్నూలు, ఒకరిని బెంగుళూరు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న సిఐ ఆరోహణరావు, బత్తలపల్లి, పోతుకుంట ఎస్ఐలు శ్రీహర్ష, ప్రదీప్‌కుమార్‌లు తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెరగొట్టారు. ఎస్టీ కాలనీలో పికెటింగ్ ఏర్పాటు చేశారు. శనివారం ఇరువర్గాల వారిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ఘర్షణలకు దారితీసినా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

జడ్‌పిటీసి విధులపై మూడురోజుల శిక్షణపొందిన జడ్‌పిటీసి ప్రభావతి

శిక్షణ తరగతుల సర్టిఫికేట్ అందుకొంటున్న జడ్‌పిటీసి

బ్రహ్మసముద్రం జూన్ 17 ప్రభాతవార్త, : జడ్‌పిటీసి విధులపై, మండల అభివృద్ధికి జడ్‌పిటీసి నిధుల వినియోగంపై బ్రహ్మసముద్రం జడ్‌పిటీసి ప్రభావతి శ్రీకాళహస్తిలో మూడురోజుల శిక్షణ కార్యక్రమంకు హాజరైన జడ్‌పిటీసి ప్రభావతి జిల్లాపరిషత్ సమావేశానికి వరుసగా మూడూర్లు హాజరు కాకపోతే సభ్యత్వం కోల్పోవల్సిందే అన్నవిషయం జడ్‌పిటీసి మండలానికి అభివృద్ధి పనులకు జడ్‌పి నిధులను వినియోగించడం వాటిని ఏవిధంగా అభివృద్ధి పనులకు ఉపయోగించాలో అన్నవిషయం,సమాజంలో జడ్‌పిటీసి పాత్ర చేయవల్సిన పనులపై శ్రీకాళహస్తిలో మూడురోజులపాటు తనకు ఇచ్చిన శిక్షణపై జడ్‌పిటీసి ప్రభావతి వివరించారు శిక్షణా అనంతరం శిక్షణ తరగతుల సర్టిఫికేట్ అందుకొన్నాని తెలిపారు

వివక్ష చూపొద్దు..ఆడ, మగ ఇద్దరూ సమానమే..!

-మోపిడి గ్రామంలో అవగాహన కార్యక్రమం, ర్యాలీ

లింగ వివక్ష నిర్మూలణపై మోపిడిలో జరిగిన అవగాహన కార్యక్రమం

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త : ఆడ, మగ ఇద్దరూ సమానమేనని ఆడ పిల్లల పట్ల వివక్ష చూపవద్దని రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షేక్ మహమ్మద్ షఫీ సూచించారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలోని ఎస్సీ కాలనీలో రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం లింగ వివక్ష నిర్మూలన, అతిసార నివారణపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఆడపిల్లల సంఖ్య తక్కువగా మగ పిల్లల సంఖ్య ఎక్కువగా ఉందని ఇది ఆందోళన కలిగించే విషయమని దీనివల్ల భవిశత్తులో ఎన్నో రకాల సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. కొందరు తల్లిదండ్రులు మగ పిల్లలపై మోజుతో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి గర్భంలో ఉన్నది ఆడబిడ్డని తెలియగానే అబార్షన్లు చేయించుకొంటున్నారని దీనివల్లనే ఆడపిల్లల సంఖ్య తగ్గుతోందన్నారు. బ్రూణ హత్యలకు పాల్పడేవారు పీసీ పీఎన్‌డీటీ చట్టం ప్రకారం శిక్షార్హులని వారిపై నేరం రుజువైతే పదేళ్ల వరకు జైలుశిక్ష తప్పదన్నారు. ఐదేళ్లలోపు పిల్లల్లో ప్రబలే అతిసార మరణాలకు దారితీస్తోందని కలుషిత నీరు, ఆహారం భుజించడం, వ్యక్తిగత శుభ్రత పాటించకపోవడంవల్లే అతిసార బారిన పడాల్సి వస్తోందని నివారణోపాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, కమ్యూనిటీ ఆర్గనైజర్ భగవాన్‌దాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి చైర్మన్ ఆర్థిక సాయం

గాయపడిన వ్యక్తి భార్యకు ఆర్థిక సాయం చేస్తున్న రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్

బత్తలపల్లి, జూన్ 17 ప్రభాతవార్త : శుక్రవారం రాత్రి మండలకేంద్రంలో జరిగిన రెండు కులాల వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన వ్యక్తికి రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు ఆర్థిక సాయం అందజేశారు. మండలకేంద్రానికి చెందిన మండల నరసింహులు ఇరు వర్గాల దాడిలో తీవ్రంగా గాయపడగా మెరుగైన చికిత్స కోసం బెంగుళూరు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ బెంగుళూరులోని ఆసుపత్రిలో నరసింహుడిని పరామర్శించారు. వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. నరసింహులు భార్యకు రూ. 20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట సాకే గోపాల్, షాషాలు వున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి

- ధర్మవరం డిఎల్డిఓ శివారెడ్డి

మాట్లాడుతున్న డిఎల్‌డిఓ శివారెడ్డి

కనగానపల్లి, జూన్ 17 ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించాల్సిన బాధ్యత పంచాయితీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లపై ఉందని ధర్మవరం డిఎల్‌డిఓ శివారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం పంచాయితీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలెంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఎల్‌డిఓ శివారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని అలాగే స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని వారికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అలివేలమ్మ, ఎంపిడిఓ కార్యాలయ ఏఓ వెంకటాచలపతి, పంచాయితీ కార్యదర్శిలు మనోహర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటరాముడు, రఘురామిరెడ్డి, రమణ, చిట్టెమ్మ, మల్లికార్జున, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు పాల్గొన్నారు.

హాజరైన పంచాయితీ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు

మొమొంటో అందుకున్న మండల్ టాపర్ హేమలత

కలెక్టర్ మేమొంటోను అందజేస్తున్న దృశ్యం

రొద్దం,జూన్ 17,ప్రభాతవార్త: రొద్దం మండలం తురకల పట్నం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో మండల టాపర్ హేమలతను సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అభినందించి, ప్రోత్సహ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడికి వచ్చిన అతిధులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యకు పెద్ద పీట వేస్తూ రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థులు చాలా మంది ఉన్నారని కార్పోరేట్ స్కూల్స్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు కూడా అన్ని సౌకర్యలు కల్పించాలని ఉద్దేశంతో నాడు - నేడు పథకంతో మంచి భవనాలు నిర్మించాడని,అంతే కాకుండా వసతి దీవున విద్యా దీవేన పేరుతో పేద విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుకోవాలని విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడాని,ఈ రోజున రొద్దం మండలం తురకల పట్నం పాఠశాలలో హేమలత 584 మార్కులు తెచ్చుకోవడం ఆషామాషి కాదని ఇలాంటి విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు అందజేస్తే మరింత మంచి స్థాయికి వెళ్లగలుగుతారని తెలియజేయడం జరిగింది,విద్యార్థిని తండ్రి సిగల్ విండో ప్రసిడెంట్ కె.పి. శ్రీనివాసులు మాట్లాడుతూ మాకు మా గ్రామానికి,మా మండలానికి ఎంతో మంచి పేరు తీసుకోచ్చిందని,శ్రేయోభిలాసులు,మిత్రులు చాలా మంది నన్ను అభినందించడం జరిగిందన్నారు.ఈ రోజు బహుమతులు అందు ఉంటున్న మన జగనన్న చలువే అన్నాడు.

గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలు

- అనంతపురం జిల్లాలోని భూ సమగ్ర సర్వే పూర్తయిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్లు- ట్రైల్ రన్‌లో భాగంగా కంబదూరు మండలంలోని కర్తనపర్తి సచివాలయాన్ని ఎంపిక చేసిన అధికారులు- గ్రామాల వారీగా సచివాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారుల సూచన- మరిన్ని గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు విస్తరింపజేసేందుకు అధికారులు చర్యలు

రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న అధికారులు

కంబదూరు,జూన్ 17,ప్రభాతవార్త: మండలంలోని కర్తనపర్తి గ్రామ సచివాలయ పరిధిలో రీసర్వే పూర్తయిన భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రలను సంబందిత రైతులకు శనివారం అధికారులు అందించారు.ఇక పై భూములు రిజిస్ట్రేషన్,వివాహాల రిజిస్ట్రేషన్,ఇతర రిజిస్ట్రేషన్ సేవల కోరకు సూదుర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేదని గ్రామ వార్డు సచివాలయాల్లో సేవలు అందిస్తారని కంబదూరు తహశీల్దారు నయాజ్ అహ్మద్ తెలిపారు.ట్రైల్ రన్‌గా కర్తనపర్తి సచివాలయాన్ని ఎంపిక చేసినట్లు అధికారులు చెప్పారు.గ్రామాల వారీగా ఈ సేవలపై సచివాలయ సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్ రామ్మోహన్,రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ గణేష్,ఆర్ఐ కిరణ్ కుమార్,విఆర్వో మధుసూదన్,పంచాయితీ సెక్రటరీ నారమ్మ,డిజిటల్ అసిస్టెంట్ దీపిక,కర్తనపర్తి సర్పంచ్ కోమల,రైతులు పాల్గొన్నారు.

36వ వార్డులో విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల వితరణ

విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

బళ్లారి, జూన్17, ప్రభాతవార్త ; స్థానిక 36వ వార్డులోని లాల్‌బహదూర్‌శాస్త్రి నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో వందేమాతరం యువక సంఘం అధ్యక్షుడు, విద్యాప్రేమిక

హేతువాది టి.పి.మణికి నివాళి

- కణేకల్ డా.దుర్గేష్ ఇంటిలో మృతి
- బళ్లారి ఆసుపత్రికి దేహాన్ని అప్పగింత

అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ హేతువాద కార్యకర్త, సండే మార్కెట్ సీనియర్ సభ్యుడైన టిపి మణి

ప్రముఖ హేతువాద కార్యకర్త, సండే మార్కెట్ సీనియర్ సభ్యుడైన టి.పి.మణి అనంతపురం జిల్లా కణేకల్‌లో ఆయన కుమారుడు డా.దుర్గేష్ ఇంట్లో శుక్రవారం మరణించాడు. 2వేల సంవత్సరం వరకు నెల్లూరులో జరిగిన అన్ని ప్రగతి శీల, హేతుబద్ధ, అభ్యుదయ ఉద్యమాలన్నింటిలో ఆయన చురుకైన పాత్ర నిర్వహించారు. హేతువాదిగా నేత్రదానం, దేహదాన ఉద్యమాల అవసరాన్ని ఆయన ప్రచారం చేశారు. తన దేహాన్ని పరిశోధనల నిమిత్తం వైద్య కళాశాలకు ఇవ్వాలని 1993లో ఆయన మరణ శాసనం రాశారు. దానికి అనుగుణంగా ఆయన దేహాన్ని శనివారం బళ్లారిలోని విజయనగర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కి అప్పగించారు. సంతాప సూచకంగా నెల్లూరు మార్కెట్‌లోని 100 షాపులను మూసివేశారు. మణి బుక్ స్టాల్ వద్ద సంస్మరణ సభ నిర్వహించారు. పి.కొండమ్మ సభను పరిచయం చేయగా, సండే మార్కెట్ గౌరవ అధ్యక్షులు జె.కిషోర్‌బాబు సభకు అధ్యక్షత వహించారు. కేరళలో పుట్టిన మణి బ్రతుకు తెరువు కోసం పలు వృత్తులు చేశారని, ఖాదీ బోర్డులో అవినీతికి నిరసనగా ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి సొంత వ్యాపారం చేసుకున్నారన్నారు. పరమ భక్తుడైన ఆయా దేవుణ్ణి ప్రశ్నిస్తూ జరిగిన సభలు విని హేతువాదిగా మారి, క్రియాశీల హేతువాదిగా ప్రచారం చేశారని, ఆ క్రమంలోనే అభ్యుదయ పుస్తక విక్రేతగా మారారని-1984లో సండే మార్కెట్ ఏర్పడ్డప్పటి నుంచి 1998 వరకు 15 సంవత్సరాల పాటు మణి బుక్ స్టాల్‌ను నిర్వహించారని, నెల్లూరులోని కమ్యూనిస్టులకు, అభ్యుదయ వాదులకు, దలిత సంఘాలకు ఆయన ఆప్తమిత్రుడని చెప్పారు. తెలుగు నేర్చుకుని తెలుగు పుస్తకాలలో ఉన్న సారాన్ని చెబుతూ పుస్తకాలు అమ్మేవారని అన్నారు. తిక్కవరపు సుకుమార్‌రెడ్డి, ప్రజా సైన్స్ వేదిక నాయకులు జి.మాల్యాద్రి సాహితీవేత్త డాక్టర్ కాళీదాసు పురుషోత్తం, ప్రజా వైద్యులు దత్తాత్రేయులు, హేతువాది, రచయిత రావపాశెం రఘు తదితరులు సంతాపం తెలిపారు.

ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ కార్యక్రమం

ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ కార్యక్రమంలోని దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల (స్వ) అనంతపురం, కళాశాలలోని నోడల్ రిసోర్స్ కేంద్రంలో ట్రేనర్ ఆఫ్ ట్రేనర్స్ కార్యక్రమం, సోమవారం నుంచి శనివారం వరకు జరిగింది. ముగింపు సభలో ప్రధానాచార్యులు డా.ఎసి.దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలలో ఆంగ్ల బోధనను ప్రవేశ పెట్టాలని, ప్రతి విద్యార్థి, అధ్యాపకుడు ఆంగ్లంలో మాట్లాడి భాషపై పట్టు పెంచుకోవాలని, దానికి అనుగుణంగా కళాశాల కమీషనరేట్ వారు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ఆరు రోజులపాటు శిక్షణ నిర్వహజుంచారని, ప్రారంభ సభను కమీషనర్ ప్రారంబిస్తే, తర్వాత ఆన్‌లైన్ ద్వారా క్రియాత్మక బోధన, సాంకేతిక, నవీన పద్ధతులు, మొదలైన వాటిపై బోధన జరిగింది. అదే విధంగా ఆఫ్‌లైన్‌లో సబ్జెక్టు వారీగా రిజిస్ట్రర్‌ల తయారీ, వివిధ టెక్నిక్‌లు, మైక్రో టీచింగ్ మొదలైన వాటిపై మాస్టర్ ట్రేనర్స్ రాజు, డాక్టర్ రంగనాథ్, డాక్టర్ బృంద, మధుసూధన్, గురుప్రతాప్ రెడ్డిలు నిర్వహించారు. ఈ వారం జిల్లా నుంచి మొత్తం 79 మంది అధ్యాపకులు శిక్షణ పొందారని, వారందరూ ఈ రాబోవు విద్యా సంవత్సరంలో కేవలం ఆంగ్లంలో మాత్రమే బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం ఎన్ఆర్‌సి సమన్వయ కర్త శ్రీలక్ష్మికాంత్, పర్యవేక్షణలో జరుగుతుందని, అదే విధంగా ఇందులో జెకెసి మెంటార్ వెంకటేష్, పిఆర్‌ఓ డా.శ్రీధర్, సాంకేతిక కళాశాల సిబ్బంది కిషోర్, వెంకటేషులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

- సీపీఎం నేతలు డిమాండ్

మాట్లాడుతున్న సిపిఎం నేతలు

అనంతపురం అర్బన్, జూన్ 17 ప్రభాతవార్త

రాజీవ్ కాలనీ పంచాయితీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలో పేదలు గత ఎనిమిది నెలలుగా గుడిసెలు వేసుకొని నివశిస్తున్నారని వారిలో అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఒకటవ కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం తహశీల్దారు కార్యాలంను మ ఉట్టడి చేయడం జరిగింది. సిపిఎం పార్టీ నగర నాయకులు ప్రకాష్ అధ్యఒతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి మాట్లాడుతూ.. గత ఎనిమిది నెలలుగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ అనేక రకాలైన ఆందోళనలు చేసిన రెవెన్యూ అధికారులకు పట్టడం లేదని తెలిపారు. పేదలకు పని చేయాల్సిన అధికారులు, డబ్బు ఉన్నటువంటి వారికి తమ సేవలను వినియోగిస్తున్నారని విమర్శించారు. రాజీవ్ కాలనీ పంచాయితీ పరిధిలోని 4-7ఎ, 4-7బి, 4-8ఎ, 4-8బి సర్వే నెంబర్లలో 8 నెలల క్రితం పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. అలాగే గతంలో కొంత మంది అధికారులు కొందరికి అక్రమంగా పట్టాలు, పాస్‌బుక్కులు ఇచ్చారని సిపిఎం పార్టీ నాయకులు తహశీల్దారు దృష్టికి తీసుకురాగా అటువంటి వారిపై విచారణ చేయిస్తామని హామీ ఇవ్వడంతో సిపిఎం పార్టీ నాయకులు ముట్టడి కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నాయకులు వెంకటనారాయణ, నగర నాయకులుప్రకాష్, మసూదువలి, బాబు, నూరుల్లా, ప్రసాద్, లోజ్మినారాయణ, ఎస్కే మహ్మద్, కుమార్, శివ, మోహన్, షరీఫ్, వలీ, పీరా, మహబూబ్‌బాషా, శంషాబాద్, మాబ్జీ, మహేశ్వరీ పాల్గొన్నారు.

డ్రైవింగ్‌పై ప్రజలకు అవగాహన

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ అస్గర్‌బాషా

శింగనమల, జూన్ 17 ప్రభాతవార్త

డ్రైవింగ్‌పై ప్రజలకు తప్పనిసరిగా మంచి అవగాహన ఉండాలని, ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని సిఐ అస్గర్ బాషా పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద స్థానిక ప్రజలకు డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, ఆటోలలో అధికంగా ప్రయాణికులను ఎక్కించుకోరాదని, ప్రభుత్వ సూచనల మేరకే సరిపడా ప్రయాణికులను ఎక్కించుకోవాలన్నారు. నిబంధలను అతిక్రమించి వ్యవహరించే వారిపై చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, డ్రైవర్ తప్పనిసరిగా యూనిఫాం ధరించాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ బాలకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బిసిల భరోసా బాట పోస్టర్ ఆవిష్కరించిన కాలవ శ్రీనివాసులు, బికె.పార్థసారథి

బిసిల భరోసా బాట పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాలవ శ్రీనివాసులు, బికె.పార్థసారథిలు

గార్లదిన్నె, జూన్ 17 ప్రభాతవార్త

మన భవిష్యత్తు మన చేతుల్లో ఉందని, తెలుగుదేశం పార్టీ బిసిలకు భరోసా కల్పించడం జరిగిందంటూ తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథి తెలిపారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ఆధ్వర్యంలో బిసిల భరోసా బాట పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాలువ శ్రీనివాసులు, బికె.పార్థసారథి, ఆవుల కృష్ణయ్య, పోతుల లక్ష్మినరసింహులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో బిసిల భరోసా కల్పించడం జరుగుతుందని, గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో బిసి కులాలకు ఆదరణ పనిముట్లు ఇచ్చి ఆదుకోవడం జరిగిందన్నారు. వైకాపాపాలనలో బిసిలకు మొండి చేయి చూపడం, బిసిలపై భౌతిక దాడులకు పాల్పడడం, ఆస్తుల ధ్వంసం చేయడం పనిగా పెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మినరసింహులు, సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్లు విశాలాక్షి, వెంకట్, పోతులయ్య, గంగులకుంట రమణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, బిసి సెల్ రాష్ట్ర నాయకులు గంజినాగరాజు, పవన్‌కుమార్‌గౌడ్, నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న, వడ్డే నాగేంద్ర, జిల్లా నాయకులు వడ్డే వన్నూరు, రమేష్‌బాబు, గంగవరం బుజ్జి, రాజు, బండారు సుధాకర్‌నాయుడు, చింతల నాయుడు, కొయ్యగూర్ల పెద్దన్న, నరేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు లక్ష సాయం అందించిన ఉద్యోగులు

క్రీడాకారులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఉద్యోగులు

అనంతపురం సిటీ, జూన్ 17 ప్రభాతవార్త

జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించి ప్రభుత్వ ఉద్యోగులు అండగా నిలిచారు. జిల్లాలోని బెలుగుప్ప మండలానికి చెందిన లక్ష్మి కళ్యాణ్ జపాన్‌లో జరుగుతున్న అంతర్జాతీయ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ అండర్-18 జట్టుకు ఎంపికయ్యారు. ప్రతిభ ఉండి ఆర్థిక భరోసా లేకపోవడంతో క్రీడాకారులకి చేయూతనందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులుముందుకు వచ్చారు. పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్ మెడికల్ విభాగం మిషన్ ఎడ్యుకేషన్ విభాగాలకు చెందిన ఉద్యోగులు రూ.లక్ష సమీకరించి క్రీడాకారులకు శనివారం అందజేశారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి, జిల్లాకి గుర్తింపు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో వర్ల శంకర్, ధనలక్ష్మి, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

అగ్రి ఇన్పుట్ డీలర్లతో సమావేశం

మాట్లాడుతున్న అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎం.రవి

గార్లదిన్నె, జూన్ 17 ప్రభాతవార్త

మండలంలో అగ్రి ఇన్స్పుట్ డీలర్లతో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎం.రవి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీలర్లందరూ మార్గదర్శకాల ప్రకారం దుకాణాలు నిర్వహించాలి. రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్‌లు అందించాలి సీడ్స్, ఫర్టిలైజర్స్, పెస్టిసిడ్స్ ప్రతి రైతుకూ బిల్లులు ఇవ్వాలని ఎమ్మార్పి రేట్స్‌కె ఎరువులు అమ్మాలని రికార్డులు అన్ని సరిగ్గా ఉండాలని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. అలాగే ఆర్‌బికె సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. చిరుధాన్యాలైన జొన , రాగి, కొర్ర పంటల వాటి ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. మిల్లెట్స్ విస్తీర్ణం పెంచాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ ఆర్‌బికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఊపిరితిత్తుల మెగా వైద్యశిబిరం

డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు

పామిడి, జూన్ 17 ప్రభాతవార్త

ఈనెల 25న ఆదివారం స్థానిక శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం నందు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఊపిరితిత్తుల మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. అనంతపురం శాన్విక చెస్ట్, అలర్జీ కేర్ హాస్పటల్ ఊపిరితిత్తుల వైద్యనిపుణులు డాక్టర్ కోనా మురళీధర్‌రెడ్డి వైద్యశిబిరంలో దగ్గు, ఆయాసం, గళ్ళలో రక్తం పడటం, చాతినొప్పి, పిల్లికూతలు, ఆస్తమా, సిఓపిడి, బ్రాంకైటీస్, క్షయ, న్యూమోనియా, ఊపిరితిత్తులలో నీరు, చీము చేరటం, న్యూమోథొరాక్స్, ప్రొగ తాగటం, కోవిడ్ తరువాత వచ్చే ఊపిరితిత్తుల సమస్యలతో సతమతమవుతున్న వారికి వైద్యసేవలను అందిస్తారన్నారు. పిఎఫ్‌టి, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి వైద్యసేవల అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయబడుతుందని ప్రజలంతా ఉచిత ఊపిరితిత్తుల మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు కోరారు.

జగనన్నకు చెబుదాంపై అవగాహన

గార్లదిన్నె, జూన్ 17 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులచే జగనన్న సురక్ష కార్యక్రమంపై తహశీల్దారు ఉషారాణజ, ఎంపిడిఓ తేజోస్వి అవగాహన కల్పించారు. పంచాయితీ కార్యదర్శిలు, విఆర్‌ఓలు, గ్రామ వెల్ఫేర్ సహాయకులు, డిజిటల్ సహాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహజుంచారు. జగనన్నకు చెప్పేందుకు అనుబంధంగా నెల రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మిగిలిపోయిన అర్హులు సమస్యలను గుర్తించేందుకు ప్రతి ఇంటికి సచివాలయ సిబ్బంది వాలెంటీర్లు వెళ్లి ప్రభుత్వ సర్వీసులు ప్రభుత్వ పథకాలను సంబంధించి సమస్యలను గుర్తించాలని తెలిపారు. ఈ నెల 19/6/23 తేది సోమవారం ప్రతి గ్రామ సచివాలయంలో అందరూ వాలెంటీర్లకు ప్రజాప్రతినిధులకు, ప్రజలకు సమావేశం ఏర్పాటుచేసుకుని ముందస్తుగా సమాచారం అందజేసి వారి అవసరానికి అనుగుణంగా సర్వీసులకు దరఖాస్తులు వాలెంటీర్లు స్వీకరించాలి, ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి వెంకటలక్ష్మి, పంచాయితీ కార్యదర్శిలు, రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పశుభీమాపై అవగాహన

- జిల్లా పరిశు సంవర్ధకశాఖ అధికారి డా.సుబ్రహ్మణ్యం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.సుబ్రహ్మణ్యం

కార్యక్రమానికి హాజరైన రైతులు, గొర్రెల కాపర్లు

శింగనమల, జూన్ 17 ప్రభాతవార్త

వైఎస్ఆర్ పశుభీమా పథకంపై శనివారం మండల కేంద్రంలోని పశువైద్య శాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.సుబ్రహ్మణ్యం, పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ రమేష్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరి పాడి రైతులకు, గొర్రెల కాపర్లకు పశుసంవర్ధకం గురించి చేరవేయాలన్న ఉద్దేశ్యంతో ఈ అవగాహన కార్యక్రమం జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వైఎస్ఆర్ పశుభీమా పథకంలో దారిత్ర రేఖకు దిగువన ఉన్నటువంటి పాడి రైతులు గొర్రెల కాపర్లు తమ పశువులకు, గొర్రెలకు మొత్తం ప్రీమియం 20 శాతం మాత్రమే చెల్లించి భృమా చేసుకునే అవకాశం కలదు. మిగతా ప్రీమియం 80 శాతంలో 40 శాతం కేంద్ర ప్రభుత్వం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి పశువులకు భీమా వర్తించేటట్లు ఏర్పాటు చేశాయన్నారు. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నటువంటి లబ్దిదారులు మాత్రం పశుభీమా ప్రీమియంలో 50 శాతం చెల్లించాల్సి ఉంటుందన్నారు. పాడిపశువులు కనీసం ఒకసారైనా ఈనినవై ఉండాలి, గేదెజాతివి అయితే 3 నుంచి 12 సంవత్సరాలు ఉండాలి, ఆవు జాతివైతే 2 నుంచి 10 సంవత్సరాలలోపు ఉండాలి, గొర్రెలలు 6 నెలలు పైబడి ఉండాలి, పాడి రైతులు ఒక కుటుంబానికి 5 పశువుల వరకు భీమా చేయించుకోవచ్చు. అదే విధంగా గొర్రెల కాపర్లు ఒక కుటుంబానికి 50 గొర్రెల వరకు భీమా చేయించుకునే అవకాశం కలదన్నారు. అనంతరం సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి మాట్లాడుతూ.. భీమా వర్తించాలంటే పశువులకు, గొర్రెకు చెవిపోగు తప్పనిసరిగా వేయించాలి, ఒకవేళ చెవిపోగు పోతే కొత్తపోగు వేయించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శింగనమల పశుసంవర్ధకశాఖ సహాయకులు డా.పద్మనాభం, వెలుగు ఏపిఎం నారాయణస్వామి, వెస్ట్ నర్సాపురం సర్పంచు వెంకటరాముడు, శింగనమల ఎంపిటిసి-2 ఉమాదేవి, రైతు సంఘం నాయకులు ఎన్‌వి.నారాయణ, మండల పరిధిలోని గోపాల మిత్రులు, గార్లదిన్నె మండలం గోపాల మిత్రులు, ఎహెచ్ఎ, డాక్టర్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండు మండలాల నుంచి ప్రగతి శీల పాడిరైతులు గొర్రెల కాపర్లు కూడా హాజరయ్యారు.

పెంచిన విద్యుత్ చార్జిలను వెంటనే తగ్గించాలి

సమావేశంలో పాల్గొన్న దృశ్యం

అనంతపురం,క్లాక్‌టవర్ జూన్ 17,ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రజలపై పెంచిన విద్యుత్ చార్జిలను వెంటనే తగ్గించాలని ఐద్యా ఆధ్వర్యంలో గనేనాయక్ బవన్ నందు ప్రెస్ మిట్ జరిగిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామలమ్మ,జిల్లా కోశాదికారి చంద్రక ఒక ప్రకటలో తెలిపారు.రాష్ట్ర కోశాధికారి సావిత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దోడ్డి దారిన విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై వందల కోట్ల రూపాయల భారాన్ని వేసిందని ఆమే అన్నారు.ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు ఆకాశనంటుతున్నయి.గత సంవత్సరం 1400 వందల కోట్ల రూపాయల భారాన్ని సర్చుబాటు చార్జీల పేరుతో వేయగా,ఈ సంవత్సరం మరో ఆరు వేల కోట్లు రూపాయల భారం ప్రజలపై వేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగునా అని అన్నారు.2014 సంవత్సరం నుండి యూనిట్‌కి 20 పైసల చోప్పున అదనపు భారాన్ని వేస్తున్నారు.ఈ రకంగా చార్జీలు పెంచడం దారుణం అని అన్నారు.విద్యుత్ స్వీ చార్జీల విధానాన్ని రద్దు చేయాలని,ట్రూ ఆప్ సర్ చార్జీలను ఉపసంహరించాలని ఐద్యా జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో కృష్ణవేణమ్మ,రామంజనమ్మ,రేణుక,మంజుల,అక్కి,దేవమ్మ,కవిత,జ్యోతి,లక్ష్మినర సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆనారోగ్యంతో బాధపడుతున్న బోయ సన్నప్పయ్యను పరామర్శించిన మాజీ మంత్రి పరిటాల సునీత.

బోయ సన్నప్పయ్యను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం రూరల్,జూన్17ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం తాటీచెర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బోయ సన్నప్పయ్య ఆనారోగ్యంతో బాధపడుతు ప్రైవేట్ హస్పిటల్‌లో చికిత్స పొంది తిరిగి ఆంటీకి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న విషయంను తెలుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత నాయకులతో కలిసి తాటీచెర్ల గ్రామానికి వెళ్లి ఆనారోగ్యంతో బాధపడుతున్న బోయ సన్నప్పయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని ఆయనను అడిగితెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పామురాయి రఘు,స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ఆహ్వానం

అనంతపరం,క్లాక్‌టవర్ జూన్ 17,ప్రభాతవార్త

9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ ర్యాలీ 20వ తేది ఉదయం 7 గంటలకు ఆర్ట్స్ కాలేజి నుంచి సప్తగిరి సర్కిల్,శ్రీకంఠం సర్కిల్,జూనియర్ కాలేజీ,ఆర్ట్స్ కాలేజీ వరకు నిర్వహిస్తారు.21వ తేదిన యోగ దినోత్సవం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు ఉదయం 6.30 గంటలకు ప్రారంభమవుతుంది.ఈ కార్యక్రమంను వివేకనంద యోగా కేంద్ర,ఆయుష్ డిపార్ట్మెంట్,యువజన సంక్షేమ శాఖ,పోలీస్ డిపార్ట్మెంట్,నేషనల్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అనంతపురం,బ్రహ్మ కుమారీస్,ఎన్ఎస్ఎస్,ఎన్‌సిసి కాలేజ్ విద్యార్థిని,విద్యార్థులు,శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్,మెడిటేషన్ పిరమిడ్ ధ్యాన కేంద్రము,ఆర్ట్ ఆఫ్ లివింగ్,సత్య సాయి ధ్యాన మండలి మొదలగు సంస్థలు సంయుక్తంగా నిర్వహించుచున్న అంతర్జాతీయ యోగ దినోత్సవంకు అందరూ ఆహ్వానితులే అని అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహణ సంస్థల సభ్యులు పేర్కొన్నారు.

గృహనిర్మాణం పనులను వేగవంతం చేయండి

బుక్కరాయసముద్రం జూన్ 17 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలంలోని జగనన్న లేఔట్లల్లో జరుగుచున్న గృహనిర్మాణం పనులను వేగవంతచేయాలని హౌసింగ్ సిబ్బందికి ఎంపీపీ దాసరి సునీత ఆదేశించారు.శనివారం మండల పరిదిలోని దయ్యాలకుంటపల్లి లేహౌట్లలో జరుగుచున్న పనులను ఎంపీపీ సునీత తోపాటు మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమన్నారాయణ,ఎంపిడిఓ విజయభాస్కర్,సర్పంచు రమేష్,హౌసింగ్ ఎఇ రాజశేఖర్‌రెడ్డి,ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ జనార్ధన్,యుఓఆర్‌డి దామోదరమ్మ పరిశీలించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు గృహనిర్మాణం పనుల్లో ఏమైన సమస్యలు ఉన్నాయని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు.గృహనిర్మిణం పనులను త్వొరలోనే పూర్తిచేయాలని సూచించారు. కాలనిల్లో మౌళిక వసతులు కరెంట్,తాగునీరు,తదితిర విషయాల పై చర్చించడం జరిగిందన్నారు.అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల,సిద్దరాంపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల్లో శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆదేశాల మేరకు ఎంపీపీ సునీత,జడ్పిటీసీ నీలం భాస్కర్ ఆద్వర్యంలో ఆణిముత్యల అవార్డులతోపాటు,జగనన్న విద్యాకాను కిట్లను పంపణీచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీపీ 2 సాకే లక్ష్మినారాయణ,రాష్ట్ర మహిళ విభాగ కార్యదర్శి మనేరికొండమ్మ,కేజీబీవి స్పెషల్ ఆఫీసర్ నాగవేణి,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితిరులు పాల్గొన్నారు.

హామీలకే పరిమితం.. పరిష్కరించడంలో విఫలం

- 47వ డివిజన్ పర్యటనలో టీడీపీ నేతల వద్ద ప్రజల ఆవేదన

వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న టీడీపీ నేతలు

అనంతపురం అర్బన్, జూన్ 17 ప్రభాతవార్త

అధికార వైసీపీ ప్రజా ప్రతినిధులు హామీలకే పరిమితమయ్యారని, సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందారని టీడీపీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న విమర్శించారు. శనివారం టిడిపి నాయకులు 42, 47, 48వ డివిజన్‌లలోని వరద ప్రాంతాలైన రంగస్వామి నగర్, తిరుమల నగర్, యువజన కాలనీ, సోమనాథ్‌నగర్, రజక్ నగర్‌లను పరిశీలించారు. పర్యటించిన టిడిపి నాయకుల వద్ద స్థానిక ప్రజలు వంకలో పూడిక తీయకపోవడంతో దుర్గంధంతోపాటు దోమల బెడద అధికంగా ఉందన్నారు. అలాగే బ్రిడ్జి సైడ్ వాల్స్ ఏర్పాటు చేఆయలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళవాయి వెంకటనారాయణ, సిమెంట్ పోలన్నలు మాట్లాడుతూ.. వరద నీరు రావడానికి గల కారణాలపై ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించి వంకలో అడ్డంగా ఆక్రమించిన ఇళ్లను తొలగిస్తామని, ఎప్పుడైనా వర్షాలకు ఇబ్బంది కలగకుండా కొన్ని చోట్ల సైడ్‌వాల్స్ లేక ఇబ్బంది పడుతున్న ప్రాంతాలలో సైడ్‌వాల్స్‌ను కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఇచ్చిన

04ATP13_04ATP13.qxd 17-06-2023 PM 10:56 Page 1

రిజిస్ట్రేషన్లు లేక...
కార్యాలయాలు వెల వెల...!
భూముల ధరలు అధికంగా పెంచడమే కారణం

అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త

నిత్యం క్రయ విక్రయదారులతో కిటకిటలాడే రిజిస్ట్రేషన్ కార్యాలయాలు భూముల ధరలు పెరగడంతో ప్రస్తుతం వెలవెల బోతున్నాయి. దీంతో భూములు కొనుగోలు దారుల సంఖ్య దాదాపుగా తగ్గిపోయింది.

అనంతపురం జిల్లాలో అనంతపురం అర్బన్, రూరల్, శింగనమల, తాడిపత్రి, యాడికి, గుత్తి, గుంతకల్లు, పామిడి, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాయదుర్గం, కణేకల్లులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో గత నెల క్రితం రోజు 30 లేదా 60కి పైగా భూముల రిజిస్ట్రేషన్లు జరిగేవి. తాజాగా భూముల ధరలను దాదాపు 200 శాతానికి పైగా పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొత్త ధరలు ఈనెల 1 నుంచి అమలులోకి వచ్చాయి. దీంతో భూములు కొనుగోలు దారులు భూముల వైపు కన్నెతి చూడటం లేదు. డబ్బు అవసరం అయి భూమిని అమ్ముదామంటే కొనుగోలు చేసేవారు ముందుకురాకపోవడంతో భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భూముల ధరలు పెరగడం వలన రిజిస్ట్రేషన్ల సంఖ్య పూర్తిగా తగ్గిపోవంతో ఈనెల మొదటి నుంచి ఇప్పటి వరకు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. ఇలాంటి పరిస్థితి గతంలో ఎప్పుడూ రాలేదని సాక్షాత్తూ పలువురు సబ్ రిజిస్ట్రార్లు, ఉద్యోగులే చెబుతున్నారు. పరిస్థితి ఇలాగే వుంటే ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఇచ్చిన టార్గెట్ కూడా తగ్గే అవకాశం ఉందని కూడా పలువురు ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. దీనికి తోడుగా తాజాగా జిల్లాలో 41 సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలను ప్రారంభించారు. దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు పూర్తిగా ఖాళీగా ఉండే పరిస్థితి వస్తుంది. కనీసం మున్ముందుకు అయినా రిజిస్ట్రేషన్లు సంఖ్య పెరుగుతాయా? లేదా? అన్నది తెలియాల్సి వుంది.

మొదట్లో తగ్గాయి: జిల్లా రిజిస్ట్రార్ ఇ.నాగభూషణం

ప్రభుత్వం భూముల ధరలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన భూముల ధరలు ఈనెల 1 నుంచి అమలుల్లోకి వచ్చాయి. మొదటి వారంలో రిజిస్ట్రేషన్లు తగ్గాయి. ఆ తర్వాత నుంచి రోజు రోజుకు రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరుగుతోంది.

అర్హతే ప్రమాణంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి....
- గడపగడపలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ది పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

అనంతపురం రూరల్,జూన్17ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రతి గడపలోని వారికి అర్హతే ప్రమాణంగా సంక్షేమ ఫలాలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందివడం జరుగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని సచివాలయం 3 పరిధీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జెడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ, స్థానిక ఎంపిటిసి కె.గాయిత్రిదేవి,మండల యూత్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసులు, సర్పంచ్ తేజశ్వణి, మండల,స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేపట్టి ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నయా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి ప్రజలను అడగడంతో వారి నుంచి విశేష స్పందన రావడం జరిగింది.

వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకుడు ధనుంజయ యాదవ్,ఎంపిపి గుజ్జలవరలక్ష్మి, బజెడ్‌పిటిస చంద్రకుమార్, మండల కన్వీనర్ పవన్‌కుమార్, నాయకులు, గుజ్జలఈశ్వరయ్య, అధికారులు ఎంపిడిఓవై. పుల్లయ్య ,శ్రీవాసులు రెడ్డి, పవన్, స్థానిక వార్డుసభ్యులు అన్న, హనుమంతు, రామస్వామి, వెంకటేష్, రెడ్డమ్మ, రెడ్డప్ప, వలి, రమేష్, నాయకులు భాషా, సలీమ్, చంద్రమౌళి, సచివాలయ సిబ్బంది ,వలంటర్లీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కబ్జా కోరుల బెదిరింపులే వంశీ ఆత్మహత్యకు దారి తీశాయి..
- సూసైడ్ నోట్‌లో..స్పష్టంగాఉంది..
- లేఖలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ పేరు ప్రస్తావన..
- కబ్జా కోరులను కఠినంగా శిక్షించాలని సిపిఐ నేతల డిమాండ్

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో

నరగంలోని కమలానగర్‌లో నివాసమున్న వంశీ ఆత్మహత్యకు కారణమైన ఖబ్జాదారులు,రెవెన్యూ అధికారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వంశీ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. వంశీ గుంటూరు జిల్లా నుంచి అనంతపురానికి వచ్చి ఇరవై ఏళ్ల కిందట కొనుగోలు చేసిన భూమిపై ఖబ్జాదారులు కన్నేసి బెదిరింపులకు పాల్పడటంతోనే తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని దీంతో వంశీ బలవన్మరణానికి పాల్పడ్డాడన్నారు. గుంటూరు జిల్లా చిన్నపలకల పల్లి గ్రామానికి చెందిన తుమ్మల వంశీ ముప్పై ఏళ్ల క్రితం డీఈఓ కార్యాలయం ఎదుట ప్రింటింగ్ ప్రెస్, పాఠశాల ఉపకరణాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడన్నారు. 2003లో అనంతరం గ్రామీణ మండలం కురుగుంట గ్రామ సమీపంలో సర్వే నెంబర్ 102/113లో 5.68 ఎకరాల భూమిని కొనుగోలు చేసి తన భార్య సుభాషిణి పేరు మీద రిజిస్టర్ చేయించుకున్నాడన్నారు. భూమికి సంబంధించిన పట్టాదారు పాసుబుక్ ఆన్‌లైన్‌లో నమోదయ్యాయని అయితే వంశీ భూమిపై కన్నేసిన బుల్లెట్‌బాబు, సర్దార్ ఖాసీంలు నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి భూమి తమదేనంటూ పలు మార్లు వంశీని బెదిరించారన్నారు. అంతేకాకుండా భూమిలోకి రానివ్వకుండా ఇబ్బందులు పెట్టారని ఈ విషయంపై అనంతపురం గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులను సంప్రదించి రూరల్ మండలం రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ విష్ణు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. భూమికి సంబంధించిన అసలైన డాక్యుమెంట్లు ఉన్నాయనిచెప్పినా ఆర్ఎస్ఐ సైతం కబ్జా రాయుళ్లకు వత్తాసు పలుకుతూ సహకరించకపోగా బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. దీంతోకొన్ని నెలలుగా రెవెన్యూ అధికారులు, పోలీసులచుట్టూ తిరిగి వంశీ న్యాయం జరగకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఆదర్శ అపార్టుమెంట్‌లోని తన ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారమివ్వడంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు గదిలో సూసైడ్ నోటును స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోందన్నారు. అందులో ఉన్న భూ కబ్జా రాయుళ్ల పేర్లతోపాటు ఆర్ఎస్ఐ విష్ణు పేరును ప్రస్తావించారని వీరిపై హత్యాయత ంన కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. వంశీ కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని భరసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శిలు రమణ, అల్లిపీర, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ కవి శాంతి నారాయణకు పురస్కారం

శాంతినారాయణను సన్మానిస్తున్న దృశ్యాలు

అనంతపురం, జూన్ 17 ప్రభాతవార్త బ్యూరో

చిత్తూరులో హోటల్ ప్రభ గ్రాండ్ ఇన్‌లో శనివారం ఉదాత్తంగా జరిగిన కుప్పం రెడ్డమ్మ సాహితీ పురస్కార ప్రధానోత్సవ సభలో చిత్తూరులో హోటల్ ప్రభ గ్రాండ్ ఇన్‌లో ఉదాత్తంగా జరిగిన కుప్పం రెడ్డమ్మ సాహితీ పురస్కార ప్రధానోత్సవ సభలో డా.కుప్పం రామలక్ష్మి, చిత్తూరు జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు కట్టమంచి బాలకృష్ణరెడ్డి చేతుల మీదుగా ప్రముఖ కవి శాంతి నారాయణ అందుకున్నారు. ఈ సందర్భంగా కవి శాంతి నారాయణ మాట్లాడుతూ.. చిత్తూరు పట్టణ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్, రఘువీర్ వచ్చి సగౌరవంగా నన్ను ఆత్మీయంగా పలకరించడమే కాకుండా సగౌరవంగా నన్ను సత్కరించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అతని గురుభక్తికి పరవశించి సభానిర్వహకులు అతనిని గౌరవ భావంతో సత్కరించి సబికులను సమ్మోహ పరిచారు. డా.కుప్పం రామలక్ష్మి, చిత్తూరు జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షులు కట్టమంచి బాలకృష్ణరెడ్డి, చేతులు మీదుగా పురస్కారం అందుకున్నట్లు శాంతినారాయణ తెలిపారు.

జగనన్న ఆణిముత్యాలు జిల్లాస్థాయి ప్రతిభా అవార్డు అందుకున్న కె.దేవి
- జిల్లా కేంద్రంలో మంత్రి, జెడ్పీ చైర్‌పర్సన్, కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం

ప్రతిభా పురస్కారం అందుకొంటున్న బైపీసీ విద్యార్థిని కె.దేవి

ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన బైపీసీలో 975 మార్కులు సాధించిన కె.దేవి జగనన్న ఆణిముత్యాలు ప్రతిభా అవార్డును అందుకుంది. జిల్లా కేంద్రం అనంతపురంలో శనివారం అట్టహాసంగాజరిగిన కార్యక్రమంలో ఉమ్మడిఅనంతపురం జిల్లాలో నే అత్యధిక మార్కులు సాధించిన కె.దేవికు మంత్రి ఉషశ్రీచరణ్, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, కలెక్టర్ ఎం.గౌతమి ఇతర ముఖ్య అతిథులు 50వేలరూపాయల నగదుతోపాటు ప్రశంసాపత్రం, మెమోంటోను అందజేసి విద్యార్థినితోపాటు ఆమె తల్లిదండ్రులు, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.మమతను ఘనంగా సత్కరించారు. రాబోవు రోజుల్లోనూ మరింత ఉత్సాహంతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

అక్రమ మైనింగ్ కేసులో మంత్రి నాగేంద్ర, గాలి జనార్దన్‌రెడ్డితో పాటు పది మందిపై క్రిమినల్ కేసు దాఖలు

గాలి జనార్దన్‌రెడ్డి, మంత్రి బి.నాగేంద్ర

బళ్లారి, జూన్17, ప్రభాతవార్త ; బళ్లారిజిల్లాలో లభించే ఇనుప ఖనిజం తవ్వకాలు, అక్రమ రవాణాతో రాష్ట్ర ఖజానాకు నష్టం కలిగించిన కేసులో రాష్ట్ర యువజన సేవలు, క్రీడాశాఖ, ఎస్టీవర్గాల సంక్షేమశాఖ మంత్రి, జిల్లాఇన్‌చార్జిమంత్రి బి.నాగేంద్రకు సంకటపరిస్థితి ఎదురయ్యింది. మంజునాథ్ అన్నిగేరి అనే వ్యక్తి మంత్రి నాగేంద్ర, మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి మరో 8మందిపై చేసినఫిర్యాదును పరిగణించిన బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం న్యాయమూర్తి జె.ప్రీత జరిపిన విచారణలో అక్రమ మైనింగ్ కారణంగా రాష్ట్ర ఖజానాకు రూ.2.82 కోట్ల నష్టం కలిగించిన నేపథ్యంలో మంత్రి నాగేంద్ర, మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి తదితరులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. లోకాయుక్త పోలీసులు గనులు, ఖనిజ అభివృద్ధి నియంత్రణ చట్టం సెక్షన్4(1ఏ) 21 మరియు 23ల కింద బి.నాగేంద్ర, జనార్దన్‌రెడ్డి, ఆలీఖాన్, కె.నాగరాజ్, మధువర్మ, వి.చంద్రశేఖర్, సి.శ్రీకాంత్, దేవి, మధుశ్రీ ఎంటర్‌ప్రైజస్, ఈగల్‌ట్రేడర్స్ అండ్ లాజిస్టిక్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిందితులందరికీ సమన్లు జారీ చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. దీంతో మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డిపై మరో కేసు దాఖలు కాగా, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్రపై కేసు నమోదు కావడం చర్చనీయాంశమయ్యింది.

మత్తుకు బానిసలు కాకండి
- సెబ్ సిఐ సుబ్బారెడ్డి

రొద్దం,జూన్ 17,ప్రభాతవార్త:

యువత మత్తుకు బానిసలు కాకుడదని పెడదోవ పట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి సిఐ సుబ్బారెడ్డి,ఎస్ఐ నాగస్వామి తెలియజేశారు.ఈ సందర్భంగా పదవ తరగతి,ఇంటర్ విద్యార్థులు తెలిసి,తెలియని వసులో డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని ఆ మత్తులో ఏమి చేశారో తెలియని పరిస్థితి అలా అయితే జీవితాన్ని స్పాయిల్ చేసుకోనే అవకాశం ఉందని ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులు కూడా పిల్లల్ని కనిపెట్టుకోని ఉండాలని బయటికి వెళ్లి ఏం చేస్తున్నారు వారి ప్రవర్తన ఎలా ఉందని ఎప్పటి కప్పుడు పసిగడుతుండాలన్నారు.గంజాయ్,మద్యం అమ్మిన ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే మా దృష్టికి తీసుకురావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగస్వామి,పోలీసు సిబ్బంది,సచివాలయ పోలీసులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న సిఐ సుబ్బారెడ్డి

ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యం
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న గ్రామ ప్రజలు

సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ సమస్యల గురించి ఆరా తీస్తున్న ఎమ్మెల్యే

నల్లచెరువు, జూన్ 17, ప్రభాతవార్త:

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యం అంటూ కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉభిచెర్ల గ్రామ సచివాల యం పరిధిలోని గొర్లవాండ్లపల్లి, గోరంట్లపల్లి గ్రామాల నందు శనివారం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ సమీవుల్లా, ఎంపిపి రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యేకు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ ప్రజలు పూలమాలలతో, మంగళ హారతులతో, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి ఆహ్వానించారు. ఎమ్మెల్యే గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరించారు. సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు.ఈక్రమంలో ఎమ్మెల్యేకు వచ్చిన కొన్నిసమస్యలు హౌసింగ్‌పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యేను అడగగా రెవెన్యూ అధికారులతో మాట్లాడి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ హౌస్ సైట్స్ ఇచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. సిమెంట్ రోడ్లు వేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అవసరమైన వాటిని గుర్తించి ఎస్టిమేట్ సిద్దం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. విద్యుత్ పోల్స్ అదనంగా కావాలని ఎమ్మెల్యేకు తెలుపుగా సంబంధిత విద్యుత్ ఇంజనీర్‌తో మాట్లాడి అదనపు పోల్ ్సను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జగనన్న ఇచ్చిన ప్రతి హామీ తూచాతప ్పకుండా అమలు చేస్తున్నారని , 2024లో భారీ మెజార్టీతో గెలిపించుకొని రాష్ట్ర అభివృద్ధికి బాట వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, బిసి స్టేట్ కార్పోరేషన్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి, కోఆప్షన్ సభ్యులు బటీ్ హైదర్‌వలి, ఎంపిటిసిలు భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ నాగభూషణ, జేసిఎస్ ఇన్‌చార్జ్‌లు, రాజశేఖర్, సర్పంచ్‌లు యూసుఫ్, డైరెక్టర్‌లు ఆదిమూర్తి, మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, ప్రతినిధులు రాజశేఖర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సంబంధిత అధికారులు, గ్రామ వాలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రకారం 'జగనన్న సురక్ష'
- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తిరూరల్, జూన్ 17, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వివరించారు. శనివారం విజయవాడ నుండి జగనన్న సురక్ష కార్యక్రమంపై అన్ని జిల్లాలకలెక్టర్లతో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయ అదనపు కార్యదర్శి భరత్‌గుప్తాతో కలసి ముఖ్యమంత్రి కార్యదర్శి రేవు ముత్యాలరాజు నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ నందు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 32 మండలాల్లో జులై 1వ తేది నుండి 31వ తేది వరకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టేందుకు అవసరమైన ప్రణాళికలురూపొందిస్తామన్నారు. జిల్లాలోని అన్నిసచివాలయాల పరిధిలో తహశీల్దార్‌ల బృందాలు, ఎంపిడిఓల బృందాలు, మున్సిపల్ కమీషనర్‌ల బృందాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ముఖ్యమం త్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ నెల 23వ తేదిన ప్రారంభించనున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందుగానే ప్రణాళికలు సిద్దం చేసుకున్నామన్నారు. అంతకుముందు క్షేత్ర స్థాయిలో డోర్ టు డోర్ క్యాంపేయిన్ చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గృహ సారథులుగా ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న సురక్ష కార్యక్రమం గురించి వివరించేలా చూస్తామన్నారు. ప్రజా సమస్యలను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించేందుకు అర్హులెవరూ మిగిలిపోకుండా పథకాలను అందరికీ అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ కొండయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవానీ శంకరీ, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి రామాంజినేయులు, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యానవ శాఖ అధికారి చంద్రశేఖర్, డిపిఓ విజయ్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, సివిల్ సప్లై డిఎం అశ్వర్థనారాయణ నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్.చాంద్‌బాషా, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రమిస్తే విజయం మనదే
- సైనికుల్లా పనిచేయండి - టీడీపీ మద్దతు దారుల ఓట్లు తొలగింపుపై అప్రమత్తంగా ఉండండి - కాలవ హెచ్చరిక

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం,జూన్ 17.ప్రభాతవార్త:

ప్రజాభిమానం కోల్పోయిన వైసీపీ నాయకులు టీడీపీ మద్దతుదారుల ఓట్లను తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు.స్థానిక టీడీపీ కార్యలయంలో రాయదుర్గం రూరల్ మండల పార్టీ నాయకుల సమివేశంలో ఆయన మాట్లాడారు. బొమ్మనహాల్,ఎల్బీ నగర్ గ్రామాల్లో టీడీపీ వారి ఓట్లను తోలగించాలని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఇటివల ఆ మండలంలోని కొంత మంది అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు తనకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు.నియోజకవర్గంలోని మిగత ప్రాంతాల్లో కూడా ఇలాంటి కుయుక్తులు చేస్తుంటారన్నారు.అందువలన అన్ని గ్రామాల్లో ఓటర్ల జాబితాను ఒకటికి నాలుగు సార్లు ఒడబోసుకోవాలన్నారు.గత ఎన్నికల ఓటరు లిట్టుతో ప్రస్తుత జాబితాను సరిచూసుకోవాలన్నారు.ఎవరి ఓట్లయిన గల్లంతయితే సమాచారాన్ని తమకు చేరువేయాలని కాలవ సూచించారు.రాజమండ్రి మహానాడులో ప్రకటించిన మీనీ మేనిఫెస్టోను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.యువనేత నారా లోకేష్ రాయలసీమ అభివృద్ధిపై చేసిన ప్రకటన అంశలను కూడా తెలియజేయాలన్నారు.గ్రామాల్లో చిన్న పాటి అభిప్రాయభేదాలతో స్తబ్దుగా ఉన్న నాయకులను గుర్తించి టీడీపీ అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవసరాన్ని వారికి తెలియజేప్పాలన్నారు. అటువంటి వారందరిని తిరిగి క్రియాశీలం చేయాల్సిన బాధ్యత మండల నాయకులపై ఉందన్నారు.అందరం కలసి కట్టుగా శ్రమిస్తే అత్యధిక మెజార్టీతో రాయదుర్గంలో విజమం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.పార్టీ బలహీనంగా ఉన్న గ్రామాలపై తాను ఇక నుంచి ప్రత్యేక శ్రద్ద చూపుతానన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు,జిల్లా రైతు ఉపాధ్యక్షుడు కాటా వెంకటేశులు,పోట్ల రవి,సర్పంచ్‌లు రాజశేఖర్,ఆశోక్,మల్లేశప్ప,వన్నూరు స్వామి,క్లస్టర్ ఇంచార్జ్ గొల్ల నాగరాజు,కదిరంపల్లి సోము, జుంజురాంపల్లి వీరేష్ స్వామి, నాగిరెడ్డిపల్లి హనుమంతు, సిద్దప్ప,ఆంజనేయులు,తిమ్మారెడ్డి,గోవిందరాజులు,బానేపల్లి ఆశోక్, తిమ్మారెడ్డి,జోగప్ప తదితరులు పాల్గొన్నారు.